# మంత్రి కేటీఆర్ రోడ్ షోకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



దండేపల్లి నుంచి మంత్రి కేటీఆర్ రోడ్ షోకు తరలుతున్న నాయకులు, కార్యకర్తలు



శ్రీరాంపూర్ నుంచి బైక్ ర్యాలీలో పాల్గొన్న సింగరేణి కార్మికులు

దండేపల్లి, నవంబర్16: దండేపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో మంచిర్యాలలో నిర్వహించనున్న కేటీఆర్ సభకు శుక్రవారం ప్రజలు, నాయకులు తరలివెళ్లారు. మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధి దివాకర్‌రావుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు**

లక్షెట్టిపేట, నవంబర్ 17: మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఐబీపీ పెట్రోల్ బంక్ నుంచి బైక్ ర్యాలీని మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**కేటీఆర్ రోడ్‌షోకు తరలిన సింగరేణి కార్మికులు**

శ్రీరాంపూర్, నవంబర్ 17 : నస్పూర్ నుంచి ప్రారంభించి మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు శ్రీరాంపూర్, నస్పూర్ ఏరియా నుంచి సింగరేణి కార్మికులు మోటార్ సైకిల్ ర్యాలీతో తరలివెళ్లారు. శ్రీరాంపూర్ ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు కేసురేందర్‌రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షుడు అన్నయ్య ఆధ్వర్యంలో కార్మికులు మోటార్ సైకిల్ ర్యాలీగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం కార్మికులకు కారుణ్య ఉద్యోగాలు ఇస్తున్నట్లు చెప్పారు. కార్మికులు ఓటుతో సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞలు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు ఏనుగు రవీందర్‌రెడ్డి, ఏరియా చర్చల ప్రతినిధులు కాశీరావు, వెంగళ కుమారస్వామి, పెట్టం లక్ష్మణ్, బ్రాంచ్ కార్యదర్శులు పానగంటి సత్తయ్య, అశోక్, కానగంటి చంద్రయ్య, అన్ని గనుల పిట్ కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లక్షెట్టిపేట : బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

# ఓటింగ్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

● మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, నవంబర్ 17 : ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ర్యాండమైజేషన్, తరలింపు ప్రక్రియ పూర్తి చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్, మంచిర్యాల రిటర్నింగ్ అధికారి రాములుతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాము నుంచి ఈవీఎం, వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు నియోజకవర్గాలకు తరలించడం, స్ట్రాంగ్‌రూంల వద్ద 24 గంటల పాటు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గ పరిధిలో చెన్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, బెల్లంపల్లి పరిధిలో పట్టణంలోని బజార్‌ఏరియా జిల్లా పరిషత్ పాఠశాలలో, మంచిర్యాల పరిధిలో మంచిర్యాల పట్టణంలోని డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహిస్తామని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5 వరకు అమలులో ఉంటాయన్నారు. ఎన్నికల కోసం జిల్లాలో మొత్తం 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. చెన్నూర్ నియోజకవర్గానికి 46 మంది ప్రిసైడింగ్ అధికారులు, 46 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 92 మంది ఇతర అధికారులను, బెల్లంపల్లి నియోకవర్గానికి 46 మంది ప్రిసైడింగ్ అధికారులు, 46 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 92 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులను, మంచిర్యాల నియోజకవర్గానికి 58 మంది ప్రిసైడింగ్, 58 మంది సహాయ ప్రిసైడింగ్, 116 మంది ఇతర ప్రిసైడింగ్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

**పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకోవాలి**

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, పోలింగ్, సెక్టార్ అధికారులు, డ్రైవర్లు, ఎన్నికల విధుల్లో పాల్గొనే ఇతర అధికారులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలన్నారు. ఫారం 12 ద్వారా, సొంత నియోజకవర్గాల్లో విధులు నిర్వహించే వారు ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్ కోసం ఫారం 12(ఏ), ఎన్నికల ఆర్డర్, ఓటరు కార్డు జత చేసి సంబంధిత అధికారికి 2 రోజుల్లో సమర్పించాలని తెలిపారు. అర్హత గల వారందరూ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని సూచించారు.

# ఓటర్ స్లిప్‌ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి

● బెల్లంపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్

బెల్లంపల్లి, నవంబర్ 17:అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ స్లిప్ పంపిణీ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ ఆదేశించారు. శుక్రవారం బెల్లంపల్లిలోని 56, 90 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్ స్లిప్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఓటర్లకు స్లిప్‌లను త్వరగా అందించాలని బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకర్, బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



ఓటర్ స్లిప్ పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న రిటర్నింగ్ అధికారి రాహుల్




ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**ఓటు హక్కును వినియోగించుకోవాలి**

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఓటు హక్కుపై ప్రజలకు ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈవీఎం మిషన్ పనితీరు, ఓటు ఏ విధంగా వేయాలో సమగ్రంగా వివరించారు. ఓటు వేసిన తర్వాత ఎవరికీ ఓటు వేశామో ఏడు సెకండ్ల వరకు చూసుకోవచ్చని తెలిపారు. పోలింగ్ రోజు అధిక శాతం పోలింగ్ జరిగేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఆయనతో పాటు డీఆర్డీవో శేషాద్రి, తహసీల్దార్ సుధాకర్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి వైయస్సార్టీపీ జిల్లా అధ్యక్షుడు

● పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కేటీఆర్

దండేపల్లి, నవంబర్17:బీఆర్ఎస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ సమక్షంలో దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామానికి చెందిన వైయస్సార్టీపీ జిల్లా అధ్యక్షుడు, లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుకూరి సురేందర్ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం విశేషంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఉన్నారు.



కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సురేందర్

## ప్రజా సేవకే నా జీవితం అంకితం

● ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్

జన్నారం,నవంబర్ 17 : ప్రజా సేవకే నా జీవితం అంకితమని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యాజాన్సన్ నాయక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఆశ్వీరద సభలో ఆయన ప్రసంగించారు. జన్నారం మండల కేంద్రంలో చాలా సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. 45 ఏండ్ల పాలనలో ఖానాపూర్ నియోజవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, జన్నారం మండల కేంద్రం మార్కెట్ ఏరియా అని, కాంగ్రెస్ పాలనలో కవ్వాల్ టైగర్ జోన్ తీసుకరావడంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని చెప్పారు. జన్నారం మండల కేంద్రం ప్రస్తుతం గ్రామ పంచాయతీగా ఉందని, దీనిని మున్సిపాలిటీగా చేయాలని, అలాగే ఐటీఐ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలని, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని, 132 కేవీ సబ్‌స్టేషన్ సైతం మంజురు చేయాలని కేటీఆర్‌ను కోరారు. కాగా కడెం ప్రాజెక్టును ఆధునీకరించాలని, లక్ష్మీపూర్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని కోరారు. బతికున్నంత కాలం పుట్టిన గడ్డకు సేవ చేస్తానని, కారు గుర్తుకు ఓటేసి గెలిపించి సీఎం కేసీఆర్, మంత్రి రామన్నకు బహుమతిగా ఇవ్వాలని ప్రజలను కోరారు.



మాట్లాడుతున్న భూక్యా జాన్సన్ నాయక్

## రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

మంచిర్యాల అర్బన్, నవంబర్ 17 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రంగపేటలో గల షటిల్ బ్యాడ్మింటన్ అకాడమీలో శుక్ర వారం జిల్లా, జోనల్ స్థాయి పోటీలు నిర్వహించారు. అండర్ 14, 17 విభాగాల్లో జిల్లా, జోనల్ స్థాయి సెలక్షన్స్‌లో వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వీరిని డీఈవో యాదయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పరిమళ, బెల్లం శ్రీనివాస్, బాబురావు, యాకూబ్, గోపాల్, శ్రీనివాస రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

**ఎంపికైన వారు వీరే...** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరపున ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ – 14 : బాలుర విభాగంలో ఈశ్వర్ ప్రసాద్(మంచిర్యాల), సీహెచ్ వెంకటేశ్ (ఆదిలాబాద్), అమూల్ కృష్ణ (మంచిర్యాల), సాయి విఘ్నేశ్ (ఆదిలాబాద్), తనీష్ (మంచిర్యాల)లు ఎంపిక కాగా బాలికల విభాగంలో జీ అనన్య, అశీర్వ, సహస్రరావు, ఆరాధ్య(మంచిర్యాల), ఐశ్వర్య(ఆదిలాబాద్) ఎంపికయ్యారు. **అండర్ - 17 :** బాలుర విభాగంలో ఆకాశ్, బీ రేవంత్(ఆదిలాబాద్), వేణు చరణ్, రాదే శ్యాం (మంచిర్యాల), జస్వంత్ (ఆసిఫాబాద్), బాలికల విభాగంలో సాయి స్పందన (ఆదిలాబాద్), వర్షిణి, అమూల్య (ఆసిఫాబాద్), హర్షిని, సాయి సీతు శ్రీ(మంచిర్యాల)లు ఎంపికయ్యారు. 22. పెపక్‌తక్రా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా జట్టుతో ఎస్‌జీఎఫ్ అధికారులు

## బీజేపీకి రాజీనామా

సీసీసీ నస్పూర్, నవంబర్ 17: నస్పూర్‌కు చెందిన బీజేపీ నాయకులు పొనుగోటి రంగారావు, తిప్పని భీమయ్య ఆ పార్టీకి రాజీనామా చేశారు. నస్పూర్ సీతారాంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొనుగోటి రంగారావు పార్టీలో చాలా సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. తీగల్‌పహాడ్‌కు చెందిన తిప్పని భీమయ్య బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బండి సంజయ్‌ని అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగించడంతో పార్టీపై ప్రజల్లో నమ్మకం పోయిందని, దీంతో తాము బీజేపీ శాశ్వత సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఇంత కాలం తమకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.